క్లుప్తంగా

ప్రజల్లో భక్తిభావం



వెంకటాపురం(ఎం): హనుమాన్ దీక్ష చేపట్టడం వల్ల ప్రజల్లో భక్తిభావం పెంపొందుతుందని తహసీల్దార్ గిరిబాబు అన్నారు. శనివారం మండలంలోని ఎల్లారెడ్డిపల్లెలో హనుమాన్ దీక్ష చేపట్టిన స్వాములకు భిక్ష (అన్నదానం) కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎస్సై జక్కుల సతీశ్, ట్రెయినీ ఎస్సై జగదీశ్‌రెడ్డి, హనుమాన్ స్వాములు బేతి సతీష్, పులి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి కల్యాణం



వెంకటాపురం(ఎం): మండలంలోని నల్లగుంట కృష్ణాలయంలో రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి కల్యాణ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు పురోహితుడు వంశీకృష్ణమాచార్యులు తెలిపారు. ఆలయ మూడో వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఆలయంలో ఉదయం 6గంటలకు సుప్రభాతం, 8 గంటలకు అష్టోత్తర శతకలశ పూజ, 10.30 గంటలకు అభిషేకం, మూలమంత్ర హోమం, మధ్యాహ్నం 1.30 గంటలకు పూర్ణాహుతి పూజలు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా భక్తుల భజనలు, నృత్యాలు, కోలాటంతో ఆలయం మారుమ్రోగిందన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మందల మధుకర్ రెడ్డి, సభ్యులు పెంచాల వనజ సుధాకర్, మందల చిన్న వెంకటరమణ రెడ్డి, కార్యదర్శి మందల ప్రభాకర్ రెడ్డి, పెంచాల శ్వేత దీపక్, రామగిరి శ్రీనివాస్, నాగుల రవి, సంజీవ రెడ్డి, కాంతాల సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని బీరెల్లి గ్రామానికి చెందిన మెంతని గంగమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం పరామర్శించారు. మాజీ సర్పంచ్ జాజ చంద్రం ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి రూ.5500 నగదు, 50 కిలోల బియ్యం అందజేశారు. మండల ప్రధాన కార్యదర్శి పోగు నాగేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు దాయ రోషన్న, సీనియర్ నాయకులు బాగే రాములు, బెజ్జూరి శ్రీకాంత్, మోరే నరసింగరావు, గడదాసు శ్రీను, బాసాని రామకృష్ణ, మెంతని రాములు, మల్లయ్య, వినోద్, సంతోష్, వావిలాల రాజు పాల్గొన్నారు.

యువకుడిపై హత్యాయత్నం

పలిమెల: మండలంలోని ముకునూరు గ్రామానికి చెందిన కొక్కిరెక్కల నవీన్ అనే యువకుడిని అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తలపై దాడీ చేసి హత్యాయత్నానికి ప్రయత్నించాడు. కాగా యువకుడి తల కు బలమైన గాయమైనట్టు గ్రాస్తుమలు తెలిపారు. మధ్యలో ఆపడానికి వెళ్లిన అతడి చెల్లెలుకు సైతం గాయాలు కాగా వారిని వరంగల్‌లోని ఓ ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

'హామీల అమలులో ప్రభుత్వం విఫలం'



నర్సంపేట : ఎన్నికలకు ముందు గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం (జీఎంపీఎస్) జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ విమర్శించారు. పట్టణంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు చల్ల మల్లయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశానికి మధుకర్ అతిథిగా హాజరై మాట్లాడారు. అధికారంలోకి రాగానే రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా రూ.2 లక్షల నగదు బదిలీ చేస్తామని, తదితర హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా అమలు చేయడం లేదన్నారు. ఇకనైనా ప్రభుత్వం వెంటనే నగదు బదిలీ చేయడంతోపాటు గొర్రెల కాపరుల సహకారం సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, జీవాలకు ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని, పశు సంవర్ధక శాఖకు మంత్రిని కేటాయించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటాలు తప్పవని స్పష్టం చేశారు. సమావేశంలో నాయకులు కుక్కల సతీశ్, జక్క రవి, కుక్కల రాజు, నాంచారి కుమారస్వామి, జె.రమేశ్, కావటి నర్సింహారావు, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం పూర్తయ్యేదెప్పుడో?



రామాలయం సమీపంలో పూర్తి కాని రహదారి



కొంగాల వాగు బ్రిడ్జి సమీపంలో..

- ఏళ్లు గడుస్తున్నా పూర్తి కాని పనులు
- కంకర పోసి వదిలేసిన కాంట్రాక్టర్

వాజేడు: మండల పరిధిలోని వాజేడు నుంచి గుమ్మడిదొడ్డి గ్రామాల మధ్యలో ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజనలో భాగంగా రహదారి పనులు చేపట్టారు. రెండు వంతెనలను నిర్మించిన తరువాత రహదారికి కంకర, చిప్స్ వేసి వదిలేశారు. పూర్తి స్థాయిలో రహదారి పనులను పూర్తి చెయలేదు. ఈ రహదారి పనులను ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా ఎప్పుడు పూర్తి చేస్తారో కూడా తెలియని దుస్థితి.

రహదారికి రివిట్‌మెంట్ ఎక్కడ?

రహదారిని వేసిన కాంట్రాక్టర్ ఎత్తైన ప్రదేశంలో రోడ్డు మట్టి కిందకు జారకుండా రివిట్‌మెంట్ చేయాల్సి ఉంటుంది. కాని నేటి వరకు కాంట్రాక్టర్‌కు ఆ ఊసే లేదు. దీంతో చిన్నపాటి వర్షానికే రహదారికి పోసిన మట్టి కిందకు జారుతోంది. భారీ వర్షాలు కురిస్తే రహదారికి పోసిన మట్టి జారిపోయి రహదారిపై కాల్వలు ఏర్పడే అవకాశం ఉంది. అదే జరిగితే ఈ రహదారిపై ప్రయాణం కూడా కష్టంగా మరుతోంది. కాంట్రాక్టర్ రహదారి పనులను పూర్తి చేయకపోగా కనీసం ఇరువైపులా రాయితో కట్టడం కూడా చేయలేదు. భారీ వర్షలు కురిస్తే సమీపంలోని కొంగాల వాగు నుంచి వరద ఉధృతి భారీ ఎత్తున ఉంటుంది. దీంతో రహదారికి పోసిన మట్టికొట్టుకుపోయే అవకాశం ఉంది. ఈ రహదారిపై రాకపోకలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఎక్కువగా ఉంది. అదే జరిగితే రైతులు వ్యవసాయం చేయడానికి ఇబ్బందికరంగా ఉంటుంది. కాగా, ఈ రహదారి పనులు ఎప్పుడో పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా పనులు సాగడం లేదు. గత సంవత్సరం వర్షాల సమయంలో కూడా ఇలానే ఉన్న రహదారి నేటికి అదే విధంగా ఉంది. సదరు కాంట్రాక్టర్ రహదారి పనులను ఎందుకు పూర్తి చేయడం లేదో మండల ప్రజలకు తెలియడం లేదు.

పనులు పూర్తి చేయాలి



అర్థాంతరంగా నిలిపివేసిన రహదారి పనులను వెంటనే పూర్తి చేయాలి. వర్షాకాలం వస్తున్న క్రమంలో వ్యవసాయ పనులకు ఈ రహదారి వెంటనే వెళ్లాల్సి ఉంటుంది. రహదారి పూర్తి కాకపోవడంతో రైతులు ఇబ్బంది పడాల్సి వస్తోంది.

– చెన్నం వెంకటేశ్వర్లు

అక్రమ కేసులను వెనక్కి తీసుకోవాలి



నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ములుగు: బీహార్ రాష్ట్రం నాథ్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ డిమాండ్ చేశారు. రాహుల్‌గాంధీ అక్రమ అరెస్టును నిరసిస్తూ శనివారం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్, నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి జాతీయ రహదారి వరకు కేంద్ర ప్రభుత్వం, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వైఖరిని నిరసిస్తూ ర్యాలీ నిర్వహించారు. మోదీ దిష్టి బొమ్మను దహనం చేశారు. కిసాన్ కాంగ్రెస్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవియాదవ్, మండల అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల భరత్, జక్కుల రేవంత్ పీఏసీఎస్ చైర్మన్ జక్కుల రేవంత్ పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత



మాట్లాడుతున్న జ్యోతి

గోవిందరావుపేట: బాల్య వివాహాలను నిర్మూలించడం అందరి బాధ్యత అని జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ బి.జ్యోతి అన్నారు. మండల పరిధిలోని పస్రా గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీ శరత్ అధ్యక్షతన జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ.. పిల్లలకు ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే 1098, 112 నంబర్‌కి ఫోన్ చేసి చేస్తే పరిష్కార మార్గాలను కల్పిస్తామని, వారి భవిష్యత్‌కు తగు మార్గదర్శకాలు చూపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ స్థాయి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

గోవిందరావుపేట: ఉల్లాస్ మండల స్థాయి కమిటీని శనివారం మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో ఎన్నుకున్నారు. మండల నోడల్ అధికారిగా ఎంఈఓ గొంది దివాకర్, సభ్యులుగా ఏపీఎం నాగేశ్వరరావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులురాలిగా పద్మ ఎన్నికయ్యారు. అనంతరం ఉల్లాస్–నవ భారత్ సాక్షరతా కార్యక్రమంపై మహిళా సమాఖ్య సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గొంది దివాకర్ మాట్లాడుతూ.. 15 సంవత్సరాల పైబడి నిరాక్ష్యరాస్యులైన వారిని గుర్తించి అక్షరాస్యులుగా చేయడం ఉల్లాస్ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.

అకాల వర్షం.. అపార నష్టం



భూపాలపల్లి రూరల్: కమలాపూర్‌లో..



కాటారం: రేగులగూడెం కొనుగోలు కేంద్రంలో వరదకు కొట్టుకుపోయిన ధాన్యం

కాటారం: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శనివారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షంతో రైతులకు అపార నష్టం చేకూరింది. మండలంలోని రేగులగూడెం, శంకరాంపల్లి, ధన్వాడ, కొత్తపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు విక్రయించడానికి ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. రేగులగూడెం కొనుగోలు కేంద్రంలో ధాన్యం వరద నీటికి కొట్టుకుపోయింది. దీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంట చేతికి వచ్చిన సమయానికి వర్షం నిండా ముంచిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రాల్లో కొనుగోళ్లలో జాప్యం జరగడంతోనే ఈ పరిస్థితి నెలకొందని పలువురు రైతులు ఆరోపించారు. తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

భూపాలపల్లి రూరల్: శుక్రవారం రాత్రి కురిసిన వర్షంతో పాటు గాలి దుమారానికి భూపాలపల్లి పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసింది. భూపాలపల్లి మండలంలోని నేరేడుపల్లి, నాగారం, ఆజాంనగర్ గ్రామాల్లో ధాన్యం తడిసింది. ప్రభుత్వం తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

జిల్లాలో 104. మిల్లి మీటర్ల వర్షపాతం నమోదు

వర్షపాతం వివరాలు (మిల్లీమీటర్లలో.).	
మహదేవపూర్	7.6
పలిమెల	8.4
మహాముత్తారం	2.2
కాటారం	21.8
మల్హర్	6.4
చిట్యాల	1.2
టేకుమట్ల	4.0
మొగుళ్లపల్లి	4.4
రేగొండ	23.4
గణపురం	6.2
భూపాలపల్లి	18.4

పుష్కరాల్లో గజ ఈతగాళ్లు

- విధులు నిర్వహిస్తున్న 35 మంది
- భక్తులు గోదావరి లోతుకు వెళ్లకుండా రోప్ ఏర్పాటు



పుణ్య స్నానాలు చేస్తున్న భక్తులు

మల్హర్: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాల్లో భాగంగా (చతుర్వేద సరస్వతి ఘాట్) గోదావరి నదిలో 35 మంది గజ ఈత గాళ్లు పుష్కర విధులు నిర్వహిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయత్రం ఎనిమిది గంటల వరకు రెండు షిఫ్టులుగా పనులు చేస్తున్నారు. నదిలో పుణ్య స్థానాలకు అచరించడానికి వచ్చిన భక్తులు నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న చోటుకు వెళ్లకుండా వారి పలు జాగ్రత్తలు, సూచనలు చేస్తున్నారు. నదీలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుకుండా లోతుగా ఉన్న ప్రాంతాన్నికి సాన్నం ఆచరించడానికి వచ్చిన భక్తులు వెళ్లకుండా తాడుతో రోప్ ఏర్పాటు చేసుకోని ఈతగాళ్లు చర్యలు తీసుకుంటున్నారు.

ప్రమాదాలు జరగకుండా చర్యలు

సరస్వతి పుష్కరాల్లో పుణ్య సాన్నాలు అచరించాడానికి గోదావరి నదీలో భక్తులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాం. గోదావరిలో రోప్ ఏర్పాటు చేసి, రోప్ వెంబడి పుణ్యాస్థానాలు ఆచరించాడానికి వచ్చిన ప్రవాహం ఉన్న చోటుకు భక్తులకు వెళ్లకుండా పలు సూచన చేస్తున్నాం. భక్తులు లోతు ఉన్న వైపు వెళ్లకుండా చర్యలు తీసుకుటుంన్నాం.



– శ్రీనివాస్, గజ ఈతగాడు, కాళేశ్వరం(మహదేవపూర్)

రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు



పలిమెల: కాళేశ్వరంలో ముడు రోజులుగా కొనసాగుతున్న సరస్వతి పుష్కరాలలో భాగంగా భక్తులు అధిక సంఖ్యంలో తరలి వస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఆలయం వెనకాల వీఐపీ ఘాట్‌కు వెళ్లే రోడ్డుపై వర్షపు నీరు నిలిచింది. దీంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు నిలిచిన నీరును తొలగించేలా చర్యలు చేపట్టాలి.

సేద దీరుతున్న భక్తులు



మల్హర్: సరస్వతి పుష్కరాల్లో భాగంగా భక్తులు సరస్వతి నది వద్దకు భారీగా చేరుకోని పుణ్యా స్నానాలు ఆచరించారు. పుణ్యా స్నానాలు అచరించిన అనంతరం మధ్యాహ్నం ఎండ ఎక్కువగా ఉండటంతో కొంత మంది భక్తులు చెట్ల కింది కూర్చోని వారి వెంట తెచ్చుకున్న తినుబండారాలను తింటూ ఇలా సేదదీరుతున్నారు.

మంత్రికి ఆశీర్వాదం



పలిమెల: సరస్వతి పుష్కరాల సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును పుష్కర ఘాట్ వద్ద తుని తపోవనం సచ్చిదానంద సరస్వతి స్వామి శనివారం ఆశీర్వదించారు. పుష్కరాలకు వచ్చిన స్వామీజిని మంత్రి శనివారం కలువగా ఆశీర్వాదం అందజేశారు.

ఎక్కడి చెత్త అక్కడే



చిట్యాల: కాళేశ్వరం పుణ్యక్షేత్రంలో మూడు రోజులుగా సరస్వతి పుష్కరాలు కొనసాగుతున్నాయి. ఈ మేరకు ఆలయం వెనకాల ఉన్న రోడ్డుపై గడ్డి, చెత్తకుప్పలు దర్శనం ఇస్తున్నాయి. దీంతో పుష్కరాలకు వచ్చిన భక్తులు దుర్వాసన తట్టుకోలేక ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైన అధికారులు రోడ్డుపై ఉన్న చెత్తచెదారాన్ని త్వరితగతిన తొలగించాలని భక్తులు కోరుతున్నారు.

మూటముల్లెతో పుష్కరాలకు..



చిట్యాల: కాళేశ్వరంలోని గోదావరిలో నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాలకు వంట సామగ్రితోపాటు, మూటముల్లెతో భక్తులు ఉదయం నుంచే తరలివచ్చారు. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి రోడ్డు మొత్తం బురదమయం కావడంతో వచ్చిన భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

రోడ్లు బురదమయం



భూపాలపల్లి అర్బన్: మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో శుక్రవారం అర్ధరాత్రి కురిసిన వర్షం కారణంగా కాళేశ్వరంలో మట్టి రోడ్లన్నీ బురదమయం అయ్యాయి. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని పుస్కలపల్లి నుంచి సరస్వతీ పుష్కర ఘాట వరకు పంట పొలాల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక రోడ్లు, పార్కింగ్ పాయింట్లు బురదమయమయ్యాయి. కార్లు, ప్రైవేట్ బస్సులు వెళ్లేందుకు ఇబ్బందులు పడ్డారు. ఘాట్ వద్దు నడుచుకుంటు వెళ్లే భక్తులు అవస్థలు పడ్డారు.

నిరుపయోగంగా షవర్లు



చిట్యాల: కాళేశ్వరంలో సరస్వతి పుష్కర ఘాట్ వద్ద అధికారులు ఏర్పాటు చేసిన షవర్లు నిరుపయోగంగా ఉంటున్నాయి. శనివారం ఉదయం పది గంటలైనా నీరు వచ్చిన దాఖాలాలు లేవు. అవి ఏర్పాటు ఎందుకు చేశారోనని ఉన్నట్టా లేనట్టా.. అని పలువురు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు షవర్ల నుంచి నీరు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

కాళేశ్వర క్షేత్రం గొప్పది

కాళేశ్వరం: కాళేశ్వరంలో జరగుతున్న సరస్వతినది పుష్కరాల సందర్భంగా ఆలయంలో ప్రముఖ ప్రవచన కర్త అభినవ కుశ పురాణం మహేష్ శర్మ భక్తులకు ప్రవచనాలు వినిపించారు. శనివారం రాత్రి ఆయన కాళేశ్వరం క్షేత్రం గొప్పదని, పుష్కరాల సమయంలో నదిలో స్నానాలు ఆచరిస్తే పాపాలు తొలగుతాయన్నారు.

హనుమాన్ భక్తుల నగర సంకీర్తన



ములుగు రూరల్: రహదారిపై భజన చేస్తున్న హనుమాన్ మాలధారులు



ఏటూరునాగారంలో..



ములుగు రూరల్: పాదయాత్రగా భద్రాచలం వెళ్తున్న భక్తులు

ములుగు రూరల్: జిల్లా కేంద్రంలో హనుమాన్ నగర సంకీర్తనను ఘనంగా నిర్వహించారు. శనివారం గురుస్వాములు పేరబోయిన శ్రీధర్, ఇమ్మడి రమేశ్, తుమ్మ రామకృష్ణ, కొనుపుల కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సీతారామాంజనేయ స్వామి ఆలయం నుంచి నగర సంకీర్తన వేడుకలు ప్రారంభించారు. జాతీయ రహదారిపై ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఎస్సై వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలధారణ స్వాములు ఆవుల ప్రశాంత్‌రెడ్డి, బాణాల రాజ్‌కుమార్, ఒజ్జల కుమార్, ఇమ్మడి మధు, జక్కుల రాజు, రేవంత్, సంతోష్, కొండి మహిపాల్, మనోహర్, శంకర్, బొంతల అభిలాష్, బైకాని ఐకాంతిక్ యాదవ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ భక్తుల పాదయాత్ర

మల్లంపల్లి మండలం మహ్మద్‌గౌస్‌పల్లి గ్రామానికి చెందిన హనుమాన్ మాలధారులు భద్రాచలం పాదయాత్రగా బయలు దేరారు. ఈ మేరకు శనివారం భక్తులు గాజుల శివశంకర్, జన్నారపు శ్రీను స్వాములు హహ్మద్‌గౌస్‌పల్లి ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభించారు.

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం ఆధ్వర్యంలో హనుమాన్ మాలధారులు శనివారం గ్రామంలో నగర సంకీర్తన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంలో ఆంజనేస్వామి విగ్రహంతో గ్రామంలోని పురవీధుల్లో భక్తి పాటలను ఆలపిస్తూ నృత్యాలు చేస్తూ ఊరేగించారు. రథానికి స్వాగతం పలుకుతూ భక్తులు నీళ్ల ఆరబోశారు. దీంతో గ్రామంలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు, రామాలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఏసీపీకి సన్మానం



నర్సంపేట : స్థానిక ఏసీపీ రవీందర్‌రెడ్డిని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీఓ) కమిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్, సభ్యులు శనివారం సన్మానించారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తొలుత ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో కమిటీ జిల్లా వైస్ చైర్మన్ భూక్య భద్రునాయక్, జిల్లా జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి, జిల్లా సెక్రటరీలు మద్దెల శ్యామ్‌కుమార్, గాదగోని భిక్షపతి, కొమ్ముక బాబు, జిల్లా యూత్ చైర్మన్ గోపగాని నాగరాజు, జిల్లా మహిళా సెక్రటరీ బండి విజయ, చెన్నారావుపేట మండల మహిళా చైర్మన్ ముంజ లక్ష్మి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గుండు బాజ్జీ, కర్రి శివాజీ తదితరులు పాల్గొన్నారు.